# ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## అగ్రిసెట్ - 2016

## వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానము **A**

(సమాధానాలు అండర్‌లైన్ చేయబడినవి)

1. పెసరలో డబ్ల్యు.జి.జి.-48 అను రకము ఏ తెగులును తట్టుకుంటుంది? ( )
ఎ) పల్లాకు తెగులు | <u>బి) బూడిద తెగులు</u> | సి) ఆకుమచ్చ తెగులు | డి) ఎండు తెగులు

2. ఫిల్లోడి తెగులును తట్టుకునే నువ్వుల రకం ఏది? ( )
ఎ) టి.సి.-16 | <u>బి) వై.ఎల్.ఎమ్.-66</u> | సి) యస్.పి.-1-56 | డి) జె.సి.-66

3. జొన్న పంట పుష్పించే దశలో అధిక తేమతో కూడిన చల్లని వాతావరణం ఉన్నప్పుడు కంకిలోని పుష్పాలను ఆశించి అండాశయంపై వృద్ధి చెంది .........తెగులును కలుగజేస్తుంది? ( )
ఎ) డౌనీ మిల్ద్యు | <u>బి) తేనెబంక తెగులు</u> | సి) కాటుక తెగులు | డి) కుంకుమ తెగులు

4. కొబ్బరిలో హైబ్రిడ్ రకం ( )
ఎ) గోదావరి గంగ | బి) కేరళ గంగ | సి) ఈస్ట్‌కోస్ట్ టాల్ | <u>డి) 'ఎ' మరియు 'బి'</u>

5. భూమికి దగ్గరలో వున్న ఆవరణము. ( )
<u>ఎ) ట్రోపో ఆవరణము</u> | బి) స్ట్రాటో ఆవరణము | సి) మిసో ఆవరణము | డి) ఎక్సో ఆవరణము

6. 'శ్రీ' పద్ధతిలో ఎన్ని రోజుల వయసున్న నారుని నాటుతారు? ( )
ఎ) 25-30 | బి) 20-22 | <u>సి) 8-12</u> | డి) 15-18

7. ప్రత్తిలో పూత, పిందె రాలుటను నివారించటానికి ఈ క్రింద పేర్కొన్న ఏ రసాయనాన్ని పిచికారి చేయాలి? ( )
ఎ) బోరాక్స్ | బి) జిఎ3 | <u>సి) ఎన్ఎఎ</u> | డి) ఎబిఎ

8. సోయా చిక్కుడులో ప్రొటీన్లు మరియు నూనె శాతం. ( )
<u>ఎ) 40, 20</u> | బి) 43, 20 | సి) 20,43 | డి) 25,45

9. ఒక విత్తన క్షేత్రంలో వరి పంట 12 ఎకరాల విస్తీర్ణంలో ఉంటే, విత్తన ధృవీకరణలో భాగంగా ఎన్ని క్షేత్ర లెక్కింపులు తీసుకోవాలి. ( )
ఎ) 5 | <u>బి) 7</u> | సి) 6 | డి) 8

10. జొన్నలో విత్తన జన్యు స్వచ్ఛత నిర్ధారణకు నిర్వహించే రసాయన పరీక్ష. ( )
ఎ) ఫినాల్ పరీక్ష | బి) ఫెరాక్సిడేజ్ పరీక్ష
సి) ఫెర్రస్ సల్ఫేట్ పరీక్ష | <u>డి) పొటాషియం హైడ్రాక్సైడ్ బ్లీచ్ పరీక్ష</u>

11. ఆముదంలో ఉండే ఏ ఆమ్లం వలన నూనె త్వరగా ఆవిరి కాదు. ( )
ఎ) లినోలిక్ ఆమ్లం | <u>బి) రిసినోలిక్ ఆమ్లం</u> | సి) ఓలిక్ ఆమ్లం | డి) ఏదీ కాదు

12. వెలమిన్ వేళ్ళు లేదా వృక్షోపజీవ వేళ్ళకు ఉదాహరణ ( )
ఎ) ముల్లంగి | <u>బి) వాండా</u> | సి) టీనియోఫిల్లమ్ | డి) రైజోఫోరా

13. వరిలో పుష్పం తెరుచుకోవడానికి ఉపయోగపడే భాగాలను ......... అంటారు. ( )
ఎ) లెమ్మా | బి) పేలియాలు | <u>సి) లాడిక్యూల్స్</u> | డి) అపిక్యూల్స్

14. సజ్జ పంటలో క్రోమోజోముల సంఖ్య (2n= ) ( )
ఎ) 16 | బి) 12 | సి) 20 | <u>డి) 14</u>

15. పుష్పంలోని ఆవశ్యక లింగాలను గుర్తించండి. ( )
ఎ) రక్షక పత్రావళి, ఆకర్షక పత్రావళి | బి) ఆకర్షక పత్రావళి, కేసరావళి
సి) రక్షక పత్రావళి, అండకోశం | <u>డి) కేశరావళి, అండకోశం</u>

16. ఈ క్రింది వ్యవసాయ సమాచార ప్రచురణ ఎక్కువ సమాచారం కలిగి సుమారు 20 పేజీలపైన వుండవచ్చును. ( )
ఎ) లీఫ్‌లెట్ బి) బుల్లెటిన్ సి) పాంప్లెట్ డి) వార్తాకథనాలు

17. దృశ్య శ్రవణ పరికరాలను ఒక శంఖువు ఆకారంలో అమర్చి దానిని "అనుభవాల శంఖువు" అని చెప్పిందెవరు? ( )
ఎ) మిల్ట్రెడ్ హాల్టన్ బి) పాల్ లీగన్స్ సి) ఎడ్గర్‌డేల్ డి) అడివిరెడ్డి

18. స్త్రీ భాగ ప్రథమోత్పత్తి వలన పరపరాగ సంపర్కం జరిగే పంట. ( )
ఎ) కుసుమలు బి) పత్తి సి) మొక్కజొన్న డి) ప్రొద్దు తిరుగుడు

19. రెండు గొలుసు వంటి రక్షక పత్రావళి నిర్మాణం కలిగిన పంట. ( )
ఎ) వేరుశనగ బి) మొక్కజొన్న సి) ప్రొద్దుతిరుగుడు డి) ఆముదం

20. మొక్కలు ఋణ మరియు ధనాత్మక ఆయాన్ రూపాల్లో గ్రహించే పోషకం. ( )
ఎ) పొటాషియం బి) భాస్వరము సి) గంధకము డి) నత్రజని

21. రకాల క్షీణతకు అతి ముఖ్యమైన కారకము. ( )
ఎ) సాగులో వైవిధ్యం బి) యాంత్రిక సమ్మేళనము సి) ఉత్పరివర్తనాలు డి) సహజ సంపర్కం

22. విత్తన ఎగుమతికి అవసరమయ్యే విత్తన విశ్లేషణా ధృవీకరణ పత్రాన్ని జారీ చేయు సంస్థ. ( )
ఎ) కేంద్ర విత్తన పరీక్ష ప్రయోగశాల (సిఎస్‌టిఎల్)
బి) రాష్ట్ర విత్తన పరీక్ష ప్రయోగశాల (ఎస్ఎస్‌టిఎల్)
సి) జాతీయ విత్తన సంస్థ (ఎన్ఎస్‌సి)
డి) రాష్ట్ర విత్తన సంస్థ (ఎస్ఎస్‌సి)

23. విత్తన పరీక్ష ప్రయోగశాలలో చేసే సాధారణ పరీక్ష కానిది గుర్తించండి. ( )
ఎ) భౌతిక స్వచ్ఛత పరీక్ష బి) తేమ శాతం పరీక్ష
సి) మొలక శాతం పరీక్ష డి) విత్తన బరువు పరీక్ష

24. సెంట్రోమియర్‌కు ఇరువైపులా ప్రొటీన్‌లతో నిర్మితమైన బిళ్ళల వంటి నిర్మాణాలను ..... అంటారు ( )
ఎ) ద్వితీయ కుంచనాలు బి) ప్రాథమిక కుంచనాలు
సి) కైనటో కోర్‌లు డి) శాటిలైట్లు

25. బైవలెంట్‌లు ఈ దశలో కనిపిస్తాయి. ( )
ఎ) జైగోటీన్/జైగోనీమా బి) పాకిటీన్/పాకినీమా సి) మధ్యస్థ దశ-1 డి) డిప్లోటీన్/డిప్లోనీమా

26. చెఱుకు గాలికి పడిపోకుండా నివారించు పద్ధతిని ఏమంటారు? ( )
ఎ) టాపింగ్ బి) నిప్పింగ్ సి) ప్రాపింగ్ డి) స్టేకింగ్

27. జన్యువు అనే నామకరణం చేసిన శాస్త్రవేత్త ( )
ఎ) మెండల్ బి) బేట్‌సెన్ సి) జోహాన్‌సన్ డి) ముల్లర్

28. కవచ రహిత అండాలుకు ఉదాహరణ. ( )
ఎ) ఆస్టరేసి కుటుంబ మొక్కలు బి) పాలిపెటాలె మొక్కలు
సి) లోరాంథస్ డి) సొలనేసి కుటుంబ మొక్కలు

29. నత్తల ద్వారా జరిగే పరాగ సంపర్కం. ( )
ఎ) కిరోప్టేఫిలి బి) మెలకోఫిలి సి) కాంథోరోఫిలి డి) ఎనిమొఫిలి

30. ద్విసంకరణ పరీక్ష సంకరణంలో దృశ్యరూప నిష్పత్తి. ( )
ఎ) 3:1 బి) 9:3: 3 :1 సి) 1:2 :1 డి) 1:2:2:4:1:2: 1:2:1

31. బ్రేక్ ఈవెన్ పాయింట్ దగ్గర ( )
ఎ) టిఆర్ = టిసి బి) యంఆర్ = యంసి సి) ఎఆర్ = యంఆర్ డి) టిఆర్=యంఆర్

32. సంపూర్ణ పోటీ వున్న మార్కెట్‌నందు ( )
ఎ) ధర > ఉపాంత రాబడి > సగటు రాబడి బి) ధర = ఉపాంత రాబడి = సగటు రాబడి
సి) ధర < ఉపాంత రాబడి < సగటు రాబడి డి) ధర x ఉపాంత రాబడి / సగటు రాబడి

33. ఆమ్ల నేలల్లో లోపించే సూక్ష్మ పోషకం ............... ( )

ఎ) రాగి బి) జింకు <u>సి) మాలిబ్డినమ్</u> డి) మాంగనీస్

34. మొక్కల్లో కణ కవచం తయారీకి తోడ్పడే పోషకం. ( )

ఎ) మెగ్నీషియం <u>బి) కాల్షియం</u> సి) పొటాషియం డి) నత్రజని

35. ఒండ్రు రేణువుల పరిమాణం. ( )

<u>ఎ) 0.02 – 0.002 మి.మీ.</u> బి) 2.0–0.01 మి.మీ.

సి) 0.002 మి.మీ. కన్నా తక్కువ డి) ఏదీ కాదు

36. అమ్మోనియం సల్ఫేట్‌లో పోషకాల శాతం. ( )

<u>ఎ) 21% నత్రజని, 24% గంధకం</u> బి) 33% నత్రజని, 24% గంధకం

సి) 33% నత్రజని, 28% గంధకం డి) 26% నత్రజని, 24% గంధకం

37. ప్రతి హైబ్రీడ్ విత్తనం యొక్క కనీస మొలక శాతం........ ( )

ఎ) 90 బి) 85 <u>సి) 75</u> డి) 65

38. విత్తన మొలక శాతం తెలుసుకొను పద్ధతిలో అనువైన ఉష్ణోగ్రత ( )

ఎ) 35–40 $^0$ C బి) 45–55 $^0$ C <u>సి) 25–30 $^0$</u> C డి) 15–20 $^0$ C

39. క్రింది విత్తన తరగతులలో, విత్తన ధృవీకరణ పరిధి లోకి రాని విత్తనం. ( )

ఎ) బ్రీడరు విత్తనం బి) ట్రూత్‌ఫుల్ లేబుల్డ్ విత్తనం సి) ఫౌండేషన్ విత్తనం <u>డి) 'ఎ' & 'బి'</u>

40. ఏ చట్టం ప్రకారం విత్తనాన్ని అత్యవసర సరుకుల జాబితాలోకి తీసుకు రావడమైనది. ( )

ఎ) విత్తన చట్టం – 1966

బి) క్రొత్త విత్తన చట్టం – 2004

<u>సి) విత్తన నియంత్రణ చట్టం – 1983</u>

డి) మొక్కల రకాల పరిరక్షణ మరియు రైతుల హక్కుల సాధికార చట్టం – 2001

41. సోయాచిక్కుడును 45 X 10 సెం.మీ. దూరంలో విత్తితే ఒక హెక్టారులో ఎన్ని మొక్కలుంటాయి? ( )

ఎ) 3,33,333 <u>బి) 2,22,222</u> సి) 1,30,000 డి) 2,45,000

42. ప్రత్తి పంటకు వాడే నీటి పరిమాణం. ( )

ఎ) 450–600 మి.మీ. <u>బి) 650–850 మి.మీ.</u> సి) 350–500 మి.మీ. డి) 400–550 మి.మీ.

43. ప్రస్తుత అవసరాలను తీరుస్తూ, భావి తరాల అవసరాలను తీర్చేటట్లుగా ఉండే వ్యవసాయాభివృద్ధిని ఏమంటారు?( )

ఎ) సస్యభ్రమణం బి) సమగ్రవ్యవసాయం

<u>సి) సుస్థిర వ్యవసాయం</u> డి)సేంద్రియ వ్యవసాయం

44. నేల కోతను నిరోధించే పంట. ( )

ఎ) జొన్న బి) కంది సి) సజ్జ <u>డి) వేరుశనగ</u>

45. హైబ్రిడ్ విత్తనోత్పత్తి కార్యక్రమంలో ఆడ, మగ లైన్ల మధ్య సంకరణం చేసి, ఎఫ్1 విత్తనాన్ని తయారు చేయుట ఈ క్రింది విత్తన తరగతిలోకి వస్తుంది. ( )

ఎ) ఫౌండేషన్ విత్తనోత్పత్తి <u>బి) ధృవీకరణ విత్తనోత్పత్తి</u>

సి) న్యూక్లియస్ విత్తనోత్పత్తి డి) బ్రీడర్ విత్తనోత్పత్తి

46. మూడు లైన్ల హైబ్రిడ్ విత్తనోత్పత్తిలో ఆడ, మగ లైన్లు ఏక కాలంలో పుష్పించకపోయే సమస్య ఈ క్రింది దశలో ఉత్పన్నమౌతుంది. ( )

ఎ) 'ఎ' లైన్ నిర్వహణలో బి) 'బి' లైన్ నిర్వహణలో

సి) 'ఆర్' లైన్ నిర్వహణలో <u>డి) 'ఎ' మరియు 'ఆర్' లైన్లను సంకర పరిచే దశలో</u>

47. సజ్జ పంటలో పరపరాగ సంపర్కాన్ని ప్రేరేపించే ప్రక్రియ ( )

ఎ) పుంభాగ ప్రథమోత్పత్తి <u>బి) స్త్రీ భాగ ప్రథమోత్పత్తి</u>

సి) పుష్ప భాగాల అమరిక డి) ఏకలింగత్వం

48. ‘బి’ లైన్ యొక్క జన్యుస్థితి ( )

ఎ) F(rf rf) బి) S(rf rf) సి) F(Rf rf) డి) S(Rf Rf)

49. బంగారు బియ్యం (గోల్డెన్ రైస్) వరి రకాలలో ఎక్కువగా ఉన్న విటమిన్. ( )

ఎ) విటమిన్ ‘ఎ’ బి) విటమిన్ ‘బి’ సి) విటమిన్ ‘సి’ డి) విటమిన్ ‘డి’

50. హైబ్రిడ్ వరి విత్తనోత్పత్తిలో స్త్రీ మరియు పురుష లైన్ల మధ్య సంకరణ శాతాన్ని పెంచడానికి అవలంభించే పద్ధతి. ( )

ఎ) పొటాకు కత్తిరింపు బి) జిబ్బరెల్లిక్ ఆమ్ల పిచికారీ

సి) త్రాడు లేక కర్ర లాగుట ద్వారా డి) పైవన్నీ

51. మొక్కజొన్నలో ఈ క్రింద పేర్కొన్న రకాల విత్తనాన్ని 3-4 పంటల వరకు తమ క్షేత్రం నుండే సేకరించుకుని వాడుకోవచ్చు. ( )

ఎ) ఏక సంకరణాలు బి) ద్విసంకరణాలు సి) త్రిసంకరణాలు డి) సంయోజితాలు

52. హైబ్రిడ్ జొన్న విత్తనోత్పత్తిలో ‘ఎ’ మరియు ‘ఆర్’ లైన్లను వేసుకునే నిష్పత్తి. ( )

ఎ) 4 : 1 బి) 4 : 2 సి) 6 : 2 డి) 8 : 1

53. నువ్వుల రకాల ఫౌండేషన్ విత్తనోత్పత్తిలో పాటించవలసిన కనీస అంతర దూరం. ( )

ఎ) 30 మీ. బి) 100 మీ. సి) 40 మీ. డి) 20 మీ.

54. ‘డోక్’ (Doak) పద్ధతిలో విపుంశీకరణ ఈ క్రింది పంటల హైబ్రిడ్ విత్తనోత్పత్తిలో పాటిస్తారు. ( )

ఎ) కంది బి) మొక్కజొన్న సి) ప్రత్తి డి) గోధుమ

55. తరచుగా పరపరాగ సంపర్కం జరిగే కూరగాయ పంట ( )

ఎ) వంగ బి) బెండ సి) మిరప డి) పైవన్నీ

56. ఆవశ్యక పోషకాల నియమాలు ప్రతిపాదించిన శాస్త్రవేత్త. ( )

ఎ) థామస్ గ్రహమ్ బి) డోకుచేవ్ సి) ఆర్నాన్ డి) జాఫీ

57. విత్తన చట్టం 1966లో ఏ సెక్షన్ విత్తన ధృవీకరణ సంస్థ గురించి వివరిస్తుంది. ( )

ఎ) సెక్షన్ - 4 బి) సెక్షన్-5 సి) సెక్షన్-7 డి) సెక్షన్-8

58. ఈ క్రింద పేర్కొన్న వాటిలో బహుపిండత లేని మొక్క. ( )

ఎ) జామ బి) నిమ్మ సి) మామిడి డి) ఆపిల్

59. పండ్ల వృక్షాలలో శాఖీయ ప్రవర్ధనం ద్వారా లభించే లాభాలు. ( )

ఎ) తక్కువ సమయంలో పూత, కాతకు రావడం. బి) ఏక రూపకత

సి) ‘ఎ’ మరియు ‘బి’ డి) హైబ్రిడ్ రకాల తయారీ

60. బంతిలో ఎకరాకు సిఫారసు చేయబడిన విత్తన మోతాదు. ( )

ఎ) 250-300 గ్రా బి) 150-200 గ్రా. సి) 400-500 గ్రా. డి) 800-1000 గ్రా.

61. చామంతిలో పూల సైజు పెద్దగా రావడానికి కణుపుల వద్ద గల మొగ్గలు చిగురించడం వల్ల వచ్చిన శాఖలను తొలగించే పద్ధతి. ( )

ఎ) ప్రూనింగ్ బి) డిస్‌బడ్డింగ్ సి) లేయరింగ్ డి) గ్రాఫ్టింగ్

62. జీవక్రియల నియంత్రణ ఆధారంగా భిన్నమైన హార్మోన్‌ని గుర్తించండి. ( )

ఎ) అబ్‌సైసిక్ ఆమ్లం బి) ఆక్సిన్లు సి) జిబ్బరెల్లిన్లు డి) సైటోకైనిన్లు

63. మొలక శాతం తెలుసుకొనుటకు జరుపు పరీక్షలో ఉపయోగించవలసిన కనీస విత్తనాల సంఖ్య. ( )

ఎ) 1000 బి) 800 సి) 600 డి) 400

64. ‘బ్రిక్ గ్రావెల్ టెస్ట్’ లో ఉపయోగించే ఇటుక పొడి రేణువుల పరిమాణం. ( )

ఎ) 2-3 మి.మీ. బి) 10-12 మి.మీ. సి) 15-18 మి.మీ. డి) 19-20 మి.మీ.

65. ప్రీ కండిషనింగ్ యంత్రం కానిది. ( )

ఎ) స్కాల్పర్ బి) షెల్లర్ సి) డి బియార్డర్ డి) ఎయిర్ స్క్రీన్ క్లీనర్

66. హీటెడ్ ఎయిర్ డ్రయింగ్ పద్ధతిలో విత్తనాలను ఎండబెట్టుటకు ఉపయోగించే గాలిని నిరంతరంగా ....... $^0$F వరకు వేడి చేస్తూ ఉంటారు. ( )

ఎ) 50 బి) 75 <u>సి) 110</u> డి) 103

67. ఇండెంటెడ్ సిలిండర్ సెపరేటర్ మరియు డిస్క్ సెపరేటర్లు విత్తనం యొక్క ఏ లక్షణాన్ని బట్టి పని చేస్తాయి. ( )

ఎ) విత్తన బరువు <u>బి) విత్తన పొడవు</u> సి) విత్తన వెడల్పు డి) విత్తన రంగు

68. ఎక్కువ మోతాదుల్లో ఉండే తేలికపాటి విత్తన మిశ్రమం నుండి బరువైన పదార్థాలను వేరు చేసే యంత్రం. ( )

ఎ) స్పెసిఫిక్ గ్రావిటీ సెపరేటర్ <u>బి) డీస్టోనర్</u>

సి) ఎయిర్ స్క్రీన్ క్లీనర్ డి) డిబియార్డర్

69. ఎక్కువ జల్లెడలు ఉన్నటువంటి ప్రీ క్లీనర్ ................ ( )

ఎ) స్కాల్పర్ <u>బి) రఫ్ క్లీనర్</u> సి) డీబియార్డర్ డి) స్కారిఫయర్

70. ఖాళీ మరియు గ్రుడ్డి విత్తనాలను మంచి విత్తనాల నుండి వేరు చేయుటకు ఉపయోగించు పరికరం ( )

ఎ) ఆస్పిరేటర్ <u>బి) స్పెసిఫిక్ గ్రావిటీ సెపరేటర్</u>

సి) సర్పిలాకృతి సెపరేటర్ డి) మాగ్నటిక్ సెపరేటర్

71. విత్తనంలో తేమ 9–11% ఉన్నప్పుడు ఆ విత్తనాలను సురక్షితంగా ఎంతకాలం నిల్వ చేయగలము()

ఎ) 4 సంవత్సరాలు బి) 1 సంవత్సరం <u>సి) 2 సంవత్సరాలు</u> డి) 6 నెలలు

72. ఎటువంటి సంచుల్లో విత్తనాలను నిల్వ చేయటం వలన వాటి నాణ్యతను ఎక్కువ రోజుల వరకు కాపాడవచ్చును. ( )

ఎ) గోనె సంచులు బి) 200 గేజ్ పాలిథిన్ సంచులు

<u>సి) 700 గేజ్ పాలిథిన్ సంచులు</u> డి) పాలిథిన్ ఉన్న గోనె సంచులు

73. సురక్షిత విత్తన నిల్వ సూత్రాలను ప్రతిపాదించినవారు. ( )

<u>ఎ) హారింగ్‌టన్</u> బి)జేమ్స్ సి) నోబె డి) అగర్వాల్

74. విత్తన క్షీణతలో క్రింద పేర్కొన్న ఏ ఎంజైమ్‌లు క్రియాశీలకంగా మారుతాయి. ( )

ఎ) పెరాక్సిడేజ్ <u>బి) హైడ్రోజినేజ్</u> సి) మైలేజ్ డి) సూపర్ ఆక్సైడ్ డిస్‌ముటేస్

75. ఎక్స్–రే రేడియోగ్రఫీ ద్వారా విత్తనాలను గుర్తించే పద్ధతిలో ఈ క్రింద పేర్కొన్న ఏ కిరణాలను ఉపయోగిస్తారు. ( )

<u>ఎ) 22 kw. 33</u> MA బి) 33kw. 22MA సి) 22kw. 22MA. డి) 33kw. 33MA

76. విత్తనాలలో వున్న కీటకాలను గుర్తించుటకు విత్తనాలను పారదర్శకంగా మార్చటానికి ఏ రసాయనాన్ని వాడాలి. ( )

ఎ) అసిటిక్ యాసిడ్ <u>బి) లాక్టోఫినాల్</u> సి) ఇథైల్ ఎస్టర్ డి) ఏదీ కాదు

77. విత్తన మొలకలమీద వచ్చే వ్యాధిని బట్టి విత్తన ఆరోగ్యం పరీక్ష చేయు విధానం. ( )

<u>ఎ) హిల్ట్‌నర్ బ్రిక్ స్టోన్ పద్ధతి</u> బి) ఎలైసా పద్ధతి

సి) పాథోజన్ ఇన్‌ఫెస్టెడ్ సాయిల్ పరీక్ష డి) పేపర్ పియర్సింగ్ టెస్ట్

78. విత్తనాల ద్వారా వ్యాప్తి చెందే నెమటోడ్లను ఈ పద్ధతి ద్వారా కనిపెట్టవచ్చు. ( )

ఎ) సీరలాజికల్ పద్ధతులు బి) అగార్ మీడియా పద్ధతి

<u>సి) ఎండిన విత్తనాలను పరీక్షించే పద్ధతి</u> డి) ఎలైసా పద్ధతి

79. వరి విత్తనాలలో బంట్ రోగ కారకాలను కనిపెట్టడానికి వాడే ద్రావణం. ( )

ఎ) పొటాషియం హైడ్రాక్సైడ్ <u>బి) సోడియం హైడ్రాక్సైడ్</u>

సి) పొటాషియం అయొడైడ్ డి) సోడియం క్లోరైడ్

80. వరిలో విత్తనాల ద్వారా వ్యాప్తి చెందే తెగులు. ( )

ఎ) గోధుమ రంగు మచ్చ బి) అగ్గితెగులు

సి) బ్యాక్టీరియా ఆకుమాడు తెగులు <u>డి) పైవన్నీ</u>

81. విత్తనోత్పత్తిదారుడు విత్తన ధృవీకరణకు దరఖాస్తును ఏ రూపంలో సమర్పించుకోవాలి. ( )

<u>ఎ) ఫారం–1</u> బి) ఫారం–2 సి) ఫారం–6 డి) ఫారం–7

82. విత్తనాలను విక్రయించడానికి విత్తన డీలర్లకు ఇచ్చే లైసెన్స్ కాలపరిమితి. ( )

ఎ) 6 నెలలు బి) 3 సంవత్సరాలు సి) 9 నెలలు డి) 6 సంవత్సరాలు

83. సమూహంలో సభ్యత్వం ఉన్నా లేకపోయినా సమూహం కోసం ఏమైనా కొంచెం పని ప్రారంభించిన యెడల వారిని ………… నాయకులు అంటారు. ( )

ఎ) మెరిసే నాయకులు బి) పని నిర్వహణకు సంబంధించిన నాయకులు

సి) ఏమీ తెలియనని నాయకులు డి) ప్రజాదరణ కలిగిన సహజ సామర్థ్యం కల నాయకులు

84. విస్తరణ విద్యా విధాన కార్యక్రమంలో చివరిదశ ( )

ఎ) నియోజనను బోధించుట బి) పునరావలోకనం

సి) మూల్యాంకనము డి) ఉద్దేశ్యాలు & పరిష్కారాలు

85. గ్రామస్థుల అభివృద్ధికి దోహదపడే వివిధ సంస్థలు, అవి పోషించే పాత్ర, వాటి పరస్పర సంబంధాలను అర్థం చేసుకోవడానికి …………. ఉపయోగ పడుతుంది. ( )

ఎ) సోషల్ మ్యాపింగ్ బి) ట్రాన్సాక్ట్ వాక్ సి) రాంకింగ్ టెక్నిక్ డి) వెన్ డయాగ్రం

86. జిల్లా స్థాయిలో వ్యవసాయ సాంకేతిక వ్యాప్తికి తోడ్పడే అధికారిక సంస్థ. ( )

ఎ) డ్వామా బి) ఆత్మ సి) డి.ఆర్.డి.ఎ. డి) ఏదీ కాదు

87. ప్రపంచ విత్తన మార్కెట్‌లో భారతదేశం …………. స్థానంలో ఉన్నది. ( )

ఎ) 4వ బి) 5వ సి) 6వ డి) 7వ

88. ఆర్థిక శాస్త్ర పితామహుడు ఎవరు? ( )

ఎ) ఆడమ్ స్మిత్ బి) జె.ఎమ్. కీన్స్ సి) రాబిన్స్ డి) జె.ఆర్. హిక్స్

89. ఈక్విటి (లేదా) మిగులు సూత్రం ( )

ఎ) మొత్తం ఆస్తులు – మొత్తం అప్పులు బి) మొత్తం ఆదాయం – మొత్తం వ్యయం/ఖర్చులు

సి) 'ఎ' మరియు 'బి' డి) ఉపాంత రాబడి – ఉపాంత వ్యయం

90. మార్కెటింగ్ పనులలో భాగంగా వర్తకుల స్థాయిలో చేసే గ్రేడింగ్‌ను …….. అంటారు. ( )

ఎ) అచ్చా గ్రేడింగ్ బి) పక్కా గ్రేడింగ్ సి) కచ్చా గ్రేడింగ్ డి) క్లియర్ గ్రేడింగ్

91. జొన్నలో ….. పురుగు ఆశించుట వలన తల్లిమొక్క చనిపోయి దాని మొదలు వద్ద గుబురుగా పిలకలు వస్తాయి. ( )

ఎ) కాండం తొలుచు పురుగు బి) మసికంకి పురుగు

సి) మొవ్వు ఈగ డి) అగ్గిపురుగు

92. ఈ క్రింది కీటకము ఒకే కుటుంబానికి చెందిన వివిధ మొక్కలను ఆశిస్తుంది. ( )

ఎ) వరి కాండం తొలుచు పురుగు బి) శనగపచ్చ పురుగు

సి) మామిడి తేనె మంచు పురుగులు డి) డైమండ్ బాక్ మాత్

93. కందిలో ఈ పురుగు ఆశించిన గింజలు నల్లగా మారి తినడానికి పనికి రావు. ( )

ఎ) కాయ తొలిచే ఈగ బి) ఈకల రెక్కల పురుగు

సి) మారుకా మచ్చల పురుగు డి) నీలి సీతాకోక చిలుక

94. అసంపూర్ణ రూప విక్రియను ప్రదర్శించు కీటకాల క్రమము. ( )

ఎ) ఆర్థోప్టెరా బి) డిప్టెరా సి) హెమిప్టెరా డి) కోలియోప్టెరా

95. వేరుశనగ పైరులో వేరు పురుగుకు సంబంధించిన ఈ దశ పైరుకు నష్టం కలుగజేయును. ( )

ఎ) గ్రబ్స్ బి) తల్లి పురుగు సి) రెక్కల పురుగు డి) 'ఎ' మరియు 'బి'

96. చెఱకు పైరులో మొవ్వు విసనకర్ర లాగ ఏ పురుగు ఆశించడం వలన ఏర్పడును. ( )

ఎ) టాప్ షూట్ బోరర్ బి) ఇంటర్నల్ బోరర్ సి) పొలుసు పురుగు డి) ఎర్లీ సూట్ బోరర్

97. మొక్కలలో నులి పురుగులు ఏ దశలో ఎక్కువగా తెగులును కలుగజేయును. ( )

ఎ) గుడ్డుదశ బి) మొదటి లార్వా దశ

సి) మూడవ లార్వా దశ డి) రెండవ లార్వా దశ

98. వరిలో 'సారో క్లేడియం ఒరైజే' అను శిలీంధ్రము వలన వచ్చు తెగులు ( )

ఎ) పాము పొడ తెగులు బి) టుంగ్రో తెగులు సి) అగ్గి తెగులు <u>డి) పొట్టకుళ్ళు తెగులు</u>

99. మైకో ప్లాస్మాలు ఏ కణాలలో ఎక్కువగా వృద్ధి చెందుతాయి. ( )

<u>ఎ) ఫ్లోయం</u> బి) మైటోకాండ్రియా సి) కవచం డి) ప్లాస్మాడెస్మాటా

100. ఐఐఆర్ఆర్ ఎక్కడ వుంది? ( )

<u>ఎ) హైదరాబాద్</u> బి) రాజమండ్రి సి) కాసర్‌గాడ్ డి) తిరువనంతపురం